ప్రజాశక్తి

సోమవారం 4 మార్చి 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

పోలియో రహిత సమాజమే లక్ష్యం

కలెక్టర్ దినేష్‌కుమార్



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోలియో రహిత సమాజం కోసం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక మంగమూరు డొంక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేసి.. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత కలెక్టర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లోని ల్యాబొరేటరీని పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు చేస్తున్న వైద్య పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమాజం నుండి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో ఆదివారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న సుమారు 2.40 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 అర్బన్ హెల్త్ సెంటర్స్ పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలియో చుక్కలను వేయడానికి 1,840 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 7,700 మంది ▶ 2లో



బాపట్లలో పోలియో చుక్కలు వేస్తున్న జేసీ శ్రీధర్

భారీ బహిరంగ సభలకు

పార్టీల సన్నాహాలు

- నోటిఫికేషన్‌లోపే సిఎం జగన్, మాజీ సిఎం చంద్రబాబు జిల్లాకు రాక
- అద్దంకి సమీపంలో సిద్ధం సభ..
- వైపాలెంలోనూ సిఎం జగన్ సభ
- జిల్లాలో కీలక నియోజకవర్గాల్లో లోకేష్ శంఖారావం పేరుతో సభలు



బాపట్ల జిల్లా, మేదరమెట్ల వద్ద సిద్ధం సభకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న విజయసాయిరెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే ప్రధాన పార్టీలు జిల్లాలో భారీ బహిరంగ సభలకు సన్నాహాల్లో ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లానే రెండు పార్టీలకు కీలకంగా మారింది. ఈ పాటికే ఉన్న పట్టు కోసం తెలుగుదేశం.. అదనపు బలం సాధించే దిశగా వైసిపి పావులు కదుపుతున్నాయి. రాజకీయ ఎత్తులు వ్యూహాలు ఇక్కడ నుంచే నడుస్తున్నాయి. భారీగా జనసమీకరణపై దృష్టి సారించాయి. పార్టీ తరపున హాజరయ్యే జనం తప్పకుండా తమకే ఓటేస్తారనే గట్టి ధీమాలో పార్టీలు ఆలోచిస్తున్నాయి. అందుకే భారీ సభలు పెట్టి లక్షలాది మందిని తరలిస్తే ఎన్నికల్లో తప్పకుండా ఓటేస్తారనే అంచనాల్లో పార్టీలున్నాయి. ఒక సారి పార్టీ జెండా పట్టుకొని సభలకు వస్తే తమవైపు ఉంటారనే నమ్మకంలో నేతలున్నారు. అందుకే రూ.కోట్లు వెచ్చించి ఇప్పుడు భారీ సభలు పెడుతున్నారు. ప్రధానంగా పాలక పక్షం 'సిద్ధం' పేరుతో పెద్ద సభలను నిర్వహిస్తోంది. దీనికి 15 లక్షల మందిని సమీకరించాలని భావిస్తున్నారు. పార్టీ ముఖ్యనేత విజయసాయిరెడ్డి జిల్లాకు వచ్చి చుట్టుపక్కల జిల్లాల నేతలతో సమీక్ష నిర్వహించారు. 15 లక్షల మందిని సమీకరిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి ఇంతమంది సభకు తరలించడం అవసరమా? ఇన్ని లక్షల మందిని ఇక్కడకు తెస్తే కలిగే ప్రయోజనం ఏమిటనే దాని కన్నా భారీ సభలు పెట్టామనే భావన కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సిఎం జగన్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, నిత్యం బటన్ నొక్కుడు గురించే చెబుతున్నారు. ఈ రోజుల్లో సమాచార వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందింది. ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్లున్నాయి. ఎక్కడ ఏం జరిగినా క్షణంలో తెలుసుకుంటున్నారు. ఇలాంటి రోజుల్లో లక్షలాది మందిని ఒక చోటకు తరలించి ఉపన్యాసం చెప్పడం ▶ 2లో

నేటి నుంచి రిజిస్ట్రేషన్ పట్టాలిస్తాం..

- కొత్త బట్టలు పెట్టి మరీ పట్టా కాగితం అందజేస్తా..
- ఇష్టముంటే వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు..
- దొంగపట్టాలని రుజువు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటా..
- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడి



వాలంటీర్లను సత్కరిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో ఇళ్ల పట్టాలు మంజూరయిన వారందరికీ సోమవారం నుంచి రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలు అందజేస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలోని వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్రా పథకాలను ఆదివారం ఎ1 ఫంక్షన్ హాలులో వాలంటీర్లకు వందనం పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షత వహించారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతులమీదుగా తాను ఒంగోలు నగరంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే అవి దొంగపట్టాలని టిడిపి నాయకులు దామచర్ల జనార్ధన్ అంటున్నారని, అవి దొంగపట్టాలని రుజువు చేస్తే తాను ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. మునుపెన్నడూ లేని విధంగా డికె పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి పేదలకు ఇస్తున్నామని, పైసా ఖర్చు లేకుండా ఆన్‌లైన్ చేసి, ఆథరైజేషన్ చేసి ఇస్తున్నామని తెలిపారు. మొన్నటిదాకా ఇళ్ల పట్టాలకు భూమి కొనేందుకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వదని ప్రచారం చేశారని, ఇప్పుడు డబ్బులు తెచ్చి భూములు కొనుగోలు చేసి పట్టాలిస్తే అవి దొంగపట్టాలని మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఆరోపణలు చేసే వారికి సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. సిఎం చేతులమీదుగా ఇచ్చిన పట్టాలు దొంగ పట్టాలా..? అని ప్రశ్నించారు. అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్లపట్టాల లబ్ధిదారులను వాలంటీర్లే ఎంపిక చేశారని, వైసిపి వారు కాదని గుర్తు చేశారు. లబ్ధిదారుల్లో టిడిపి వాళ్లు కూడా ఉన్నారని చెప్పారు. వారికి పట్టాలు వద్దా..! అని ప్రశ్నించారు. ఊరికి దూరంగా పట్టాలు ఇస్తున్నామని చెబుతున్నారని, గతంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు టిడ్కో ఇళ్లు ఏమైనా దామచర్ల జనార్ధన్ ఇంటి పక్కన ఇచ్చారా..? అని ప్రశ్నించారు. వాళ్లు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో కూడా టిడ్కో ఇళ్లు ఇవ్వలేదని, కొత్తపట్నం మండలంలో ఇచ్చారని గుర్తు చేశారు. తాను ఇళ్ల పట్టాలను రెండు చోట్ల కూడా ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోనే ఇచ్చానని వివరించారు. ఆ రెండు లే అవుట్లలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని, ఒక్కో ఇల్లు కనీసం రూ.10 లక్షలు విలువ చేసేలా చేస్తామని ప్రకటించారు. మహిళలకు చీర పెట్టి ఇంటిపట్టా ఇస్తానని తాను గతంలో ▶ 2లో



మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

వైసిపి ప్రభుత్వంలో

రాష్ట్ర అభివృద్ధి పదేళ్లు వెనక్కి..

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి 10 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. స్థానిక 4వ డివిజన్ రిక్షాల బజార్‌లో ఆర్యవైశ్య నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి హాజరైన దామచర్ల జనార్ధనరావు మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికలలో పార్టీని ఆదరించాలని కోరారు. టిడిపిలో ఆర్యవైశ్యులకు పదవులిచ్చి సముచిత స్థానం కల్పించారని, రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గ్రంధి శ్రీనివాస్, గ్రంధి కిషోర్, గుగ్గిళం స్వామి, శిఖాకొల్లు అంకారావు, సోమా శ్రీనును పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుమారుగా 100 కుటుంబాలు పార్టీలో చేరగా, దామచర్ల జనార్ధనరావు కండవాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ అల్లా భక్షు, షేక్ అమరుల్లా, పాతూరి పుల్లయ్య, జింజిపల్లి సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్ పట్టాలిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పానని, కానీ ఇప్పుడు మహిళతో పాటు పురుషుడికి కూడా దుస్తులు పెట్టి రిజిస్ట్రేషన్ చేసిన పట్టా కాగితం ఇస్తానని బాలినేని ప్రకటించారు.

ఇప్పటికి 18 వేల మందికి రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయ్యాయని, వారందరికీ నగరంలోని తొమ్మిదో డివిజన్ నుంచి ప్రారంభించి రోజుకు నాలుగైదు, ఆరు, ఏడు డివిజన్‌ల చొప్పున నాలుగైదు రోజుల్లోనే అందరికీ పట్టాలు అందజేస్తామన్నారు. పట్టాలు పొందిన వారు వారికి ఇష్టమైతే వెంటనే ఇళ్లు కట్టుకోవచ్చని చెప్పారు. వాళ్లు కట్టుకోలేకపోతే ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఒంగోలులో పూరి గుడిసె అనేది లేకుండా చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. వాలంటీర్లు ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు.

వాలంటీర్ల వ్యవస్థ దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందని చెప్పారు. వాలంటీర్ల సేవలను అందరూ ప్రసంశిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 1700 మంది వాలంటీర్లు ఉన్నారని, వారిలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న వాలంటీర్లకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు. వాలంటీర్ల సేవలను ప్రభుత్వం గుర్తు పెట్టుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ ఎం.జస్వంతరావు, డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, వాలంటీర్ల జిల్లా కో ఆర్డినేటర్ ఉషారాణి, నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు బాలినేని గిఫ్ట్ ఏంటి...?

'మీరు చేసే సేవలకు ఏమి ఇచ్చినా తక్కువే. మీ సేవలకు మంచి గుర్తింపు ఉంది. మంచి పథకాలు ప్రభుత్వం ఇచ్చి ప్రశంసిస్తోంది. మన ఒంగోలు మేయర్ మీకేదో గిఫ్ట్ ఇస్తామంటున్నారు..! ఇక్కడిస్తే ఈ మీడియా వాళ్లు ఏదేదో రాస్తారు.. అందుకే రేపు మీ ఇళ్లకే పంపిస్తాం. మేయర్ చెప్పిన గిఫ్ట్ కంటే ఒకటి ఎక్స్‌ట్రాగా పంపిస్తాను. ఇది స్మాల్ గిఫ్ట్ మాత్రమే. రేపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటాం' అని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ స్మాల్ గిఫ్ట్ ఏంటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సిబ్బందిని కేటాయించడంతో పాటు 82 మొబైల్ పాయింట్స్, 45 ట్రాన్సిట్ పాయింట్స్ పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. పోలియో వాక్సిన్ వేసేందుకు ప్రభుత్వ వైద్య కేంద్రాలతో పాటు పాఠశాలల, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు చిన్నారులకు పోలియో వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో జెడి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డిఐఒ పద్మజ, డిపిఎంఒ డాక్టర్ వాణిశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, డెమో శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాపట్ల: బాపట్లలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

రైతులకు డ్రమ్ములు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొగుళ్లపల్లి గ్రామంలో 50 దళిత కుటుంబాలకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఒక్కో కుటుంబానికి రెండు డ్రమ్ములు చొప్పున గ్రామ సర్పంచి కర్నాటి వెంకటేశ్వరరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, వాలంటీర్ కర్నాటి శివరామిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి : మంత్రి

ప్రజాశక్తి - శింగరాయకొండ

పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద చిన్నారులకు మంత్రి సురేష్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్యకష్ణ, డాక్టర్ వంశీధర్ , డాక్టర్ ఉజ్వల , డాక్టర్ ధీరేంద్ర ఆరోగ్య పర్యవేక్షకులు మసూద్ అలీ, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, నాయకులు షేక్ సలీం బాషా, షేక్ పటేల్, ఎస్‌కె.సుల్తాన్, ముళ్ళపూడి సత్యనారాయణ, షేక్ కరీం,రాజు, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి సురేష్

గిద్దలూరు : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వంశీధర్ రెడ్డి, వైసిపి నాయకులు పరుచూరి నాగేశ్వరావు, బెల్లం రమాదేవి, డాక్టర్ భార్గవ్ రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కొండపి : మండలంలో 97 శాతం మంది చిన్నారులకు పోలీయో చుక్కలు వేసినట్లు పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ అనూష తెలిపారు. మొత్తం 3,748 మంది గాను 3,642 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. స్త్రీశిశు సంక్షేమ సంఘం చైర్మన్ , జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రి రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

పిసిపల్లి : పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా 98.5 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కులు వేసినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ యషిత తెలిపారు. మండలంలో మొత్తం 3,592 మంది చిన్నారులకు గానూ 3,541 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ మంజుల. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పెద్దారవీడు : పల్స్‌పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలో సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం సుభానమ్మ, ఎంఎల్‌హెచ్ పి.శ్రావణి, ఈ పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు, 8వ వార్డు మెంబర్ మండ్ల పెద్దగాలీం, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పొన్నలూరు : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలో 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మొత్తం 3,664 మంది పిల్లలకు గాను 3590 మందికి పోలియో చుక్కలు వేసినట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ కష్ణచైతన్య, డాక్టర్ రవికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బి.వెంకటేశ్వర్లు, వైసిపి మండల మండల అధ్యక్షుడు మాధవ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దొనకొండ : దొనకొండ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాన్ని ఎంపిపి ఉషారాణి ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని 565 జాతీయ రహదారి ప్రక్కన గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం దేవస్థానం పాలక మండలి చైర్మన్ ఐవి.సుబ్బారావు, గ్రామీణ వైద్యులు షేక్ వలీసాహెబ్, పల్లెపోగు జాషువ, ఇస్మాయిల్ ఖాన్, కోటి, కాటంరాజు, షఫీ పాల్గొన్నారు.

సిఎస్.పురం : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పోలియో చుక్కలు వేశారు. సిఎస్‌పురంలో ఎస్‌ఐ ప్రేమ్‌కుమార్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మురళి, రాజేష్‌చ, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు షేక్ గౌస్ పాల్గొన్నారు.

దర్శి : తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. పల్‌పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వెంకయమ్మ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణయి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : పల్స్ పోలియో సందర్భంగా హనుమంతుని పాడులో డాక్టర్ సందీప్, సర్పంచి కత్తి రాజారావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. లింగంగుంట్ల గ్రామంలో కొదమల బెంజిమెన్ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం పాల్గొన్నారు.

కొమరోలు : పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని ద్వారచర్ల ఎఎన్‌ఎం సర్వసతి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అల్లీనగరంలో సర్పంచి బంగారు రత్నాలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభలకు పార్టీల సన్నాహాలు

(మొదటిపేజీ తరువాయి)

అవసరమా? అనేదీ ఆలోచించాలి. జనాన్ని ఇబ్బంది పెట్టడం తప్ప మరొకటి కనిపించడం లేదు. పార్టీలు బహిరంగసభలు పెట్టి భారీగా తరలించడం సహజంగానే ఉంటుంది. అయితే ఎక్కడా లేని విధంగా 15 లక్షల మందిని తరలించడం అంటే వచ్చే వాళ్లు పడే పాట్లు గురించి ఆలోచించడం లేదు. లక్షలాది మందిని వాహనాలు పెట్టి తరలించి జనమంతా తమవెంటే ఉన్నారనే ప్రచారం చేసుకోవడమే వ్యూహంగా కనిపిస్తోంది. అంతా తమ వైపేనన్న చర్చకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సిద్ధం పేరుతో పెట్టే భారీ సభల ఉద్దేశం ఇదే. సిఎం జగన్ పాల్గొని ప్రసంగిస్తారు. ఇదే కీలక ఎజెండా. ఇక పశ్చిమాన వైపాలెం నియోజకవర్గంలోనూ సిఎం జగన్ పర్యటన ఉంది. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకపోయినా దాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. గ్రామాలు ఖాళీ చేయలేదు. ఈ ప్రాంతంలో రాజకీయ లబ్ధి కోసం హడావుడి చేస్తున్నారు. ఐదేళ్లు దీనిపై దృష్టి లేదు. పూర్తిగా నిధులు కేటాయించలేదు. ఎన్నికల సమయంలో తెరమీదకు తెచ్చారు. అక్కడున్న సమస్యలపై దృష్టి లేదు. వెలిగొండ ప్రారంభించాక నిర్వాసితుల పరిస్థితి ఏమిటనేదీ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇక తెలుగుదేశం అధినేత చంద్రబాబు కూడా మార్కాపురంలో సభ నిర్వహించనున్నారు. ఆయన కూడా వేగాన్ని పెంచారు. జనసేనతో పొత్తుతో ముందుకు పోతున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చిన కీలక నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. జిల్లా నుంచి ఎంపీ మాగుంట రేపోమాపో పార్టీలో చేరనున్నారు. ఇది కూడా నోటిఫికేషన్‌లోపే జరగనుంది. చంద్రబాబు పాల్గొనే సభలో ఎంపీ మాగుంట కూడా పార్టీలో చేరి పాల్గొనే అవకాశం ఉంది. చంద్రబాబు తనయుడు నారా లోకేష్ ఈ నెల 7 నుంచీ జిల్లాలో పర్యటిస్తున్నారు. పశ్చిమాన మొదలై ఒంగోలు వరకూ ఆయన పర్యటన కొనసాగుతోంది. ముఖ్యమైన నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం నేతలు కూడా వైసిపి సభలకు తగ్గకుండా సమీకరణపై దృష్టి సారించారు. నియోజకవర్గ కేంద్రాల్లో సభలు పెడుతున్నారు. ఏదేమైనా రెండు పార్టీల అగ్రనేతలు ఈ వారంలోనే జిల్లాలో పర్యటిస్తారు. భారీ సభలకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

చదలవాడలో ప్రజాచైతన్య యాత్ర

నాగులుప్పలపాడు : చదలవాడలో జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహి ంచారు ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు.

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 68/2021

గోనుగుంట్ల శ్రీకాంత్ ...వాది

మరియు

గంటా కోటేశ్వరమ్మ ....ప్రతివాది

To

గంటా కోటేశ్వరమ్మ,W/o లేటు వెంకటరావు,
డోర్ నెంబర్ 6/277,మారుతి నగర్ సెకండ్ లైన్,
కర్నూలురోడ్డు, ఒంగోలు.

పై దావాలో వాది ప్రతివాది పై రిజిస్టర్ మార్ట్‌గేజ్ తాలూకా నగదు వసూలు నిమిత్తం దావా వేసి ఉన్నారు ఈదావా నందు కోర్టువారు ప్రతివాదికి నోటీసు ఆర్డర్ చేసి ఉన్నారు కావున ఈ దావా నందు ప్రతివాది స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని తేది :21-03-2024 న ఉదయం 10.30 నిమిషాలకు పైకోర్టు వారి ముందు హాజరు కాగలరు అట్లు కానిచో మీ పరోక్షమున కేసు విచారణ జరుగును.

వాయిదా తేది : 21.03.2024

ఇట్లు
చల్లా రాజా ధనవర్మ
అడ్వకేట్
తాతా కళ్యాణమండపం ఎదురు,
ఒంగోలు.

జనరల్ నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

IA .No. 14/2024

ఇన్

OS. No. 185/2016

తిరుమలశెట్టి రమేష్ ..... వాది

V/s

కరేటి సుబ్బారావమ్మ మరియు ఇంకొందరు.
...ప్రతివాదులు

To.

(3వ ప్రతివాది)
కరేటి బ్రహ్మానందరెడ్డి, S/o లేట్ వెంకటరామిరెడ్డి,
R/o.అల్లూరు విలేజ్, కొత్తపట్నం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇంటర్లొకేటరీ అప్లికేషన్‌లో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది:12-03-2024 ఉదయం 10.30లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన ఇంటర్లొకేటరీ అప్లికేషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

ఒంగోలు
తేది : 03-03-2024. **ఇట్లు**
పంగులూరి గోవిందయ్య
Reg No.943/1987
అడ్వకేట్, ఒంగోలు.

దావా నోటీసు

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 188/2007

నాలం రామకృష్ణ మధుసూదనరావు మరియొకరు
... వాదులు

వర్సెస్

నాలం వెంకటసుబ్బమ్మ (డైడ్) & 61 ఆదర్స్
.... ప్రతివాదులు

To

62వ ప్రతివాది
మాజేటి మురళీకృష్ణ, S/o లేటు శ్రీనివాసరావు,
కోటంకట్లవారివీధి , చీమకుర్తి గ్రామం
& మండలం ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన వాదులు తమకు రావలసిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలో పార్టిషను మరియు సపరేట్ పొజిషన్ కోరుచూ పైనెంబర్ దావా దాఖలు చేసుకున గా మీ నోటిసు నిమిత్తం తేది :15-03-2024కి వాయిదా అయిఉన్నది. ఇందువిషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది : 15-03-2024న ఉదయం 10:30 కి హాజరపడి మనవి చేసుకోనవలెను లేని యెడల మీ పరోక్షము నందు ఈదావాను తీర్మానించదరని తెలియజేయడమైనది

షెడ్యూలు

ఐటెం నెం.1) ప్రకాశం జిల్లా రిజిస్ట్రీ చీమకుర్తి సబ్ రిజిస్ట్రీ చీమకుర్తి గ్రామం మరియు మండలం సర్వేనెంబర్ 329/2 విస్తీర్ణం 2.78 సెంట్లకు హద్దులు
తూర్పు : వాదులు మరియు ఇతరుల స్థలం
దక్షిణం : ఒంగోలు కర్నూలు రోడ్డు
పడమర : కాలనీ భూమి ఉడతా వెంకటేశ్వర్లు, వెంకటస్వామి దొంతువెంకటేశ్వర్లు, సంచాలవరపు నాగేశ్వర రావు వగైరా.
ఉత్తరం : సింగరాజు పెద్దబ్బాయి భూమి

ఐటమ్ నెం.2) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ చీమకుర్తి సబ్ రిజిస్ట్రీ చీమకుర్తి గ్రామం అండ్ మండలం సర్వేనెంబర్ 18/2 విస్తీర్ణం యO.23 సెంట్లుకు హద్దులు
తూర్పు : వాగు,
దక్షిణం : రోడ్డు,
పడమర : వాదులు ఇతరుల యొక్క స్తలం జాయింట్ ఆస్తి
ఉత్తరం : జాయింట్ ఆస్తివాదులు మరియు ఇతరులది

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 02-03-2024. **ఇట్లు**
కరణం వాసుదేవరావు
వాదుల తరపున్యాయవాది
ఒంగోలు

‘గంజాయి’ కేసులో నిందితులు అరెస్టు

- 34 లక్షల విలువైన సరుకు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఒంగోలు డిఎస్‌పి

ప్రజాశక్తి-శింగరాయకొండ

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్వేరేరు కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఒంగోలు డిఎస్‌పి ఎం.కిషోర్‌బాబు తెలిపారు. శింగరాయకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలను వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం... ఒంగోలు ఎస్‌సిబి ఎస్బీబీ జేడీ టీము ఇన్‌స్పెక్టర్ కె.వంశీధర్ సమాచారం మేరకు టంగుటూరు వద్ద జాతీయ రహదారి వద్ద ఉన్న జూనో బేకరీ ఎదురుగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన నిందితులు నరేంద్రనాయక్, లైచన్ నాయక్ గంజాయి తరలిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరుకు చెందిన ముబారక్ అనే వ్యక్తి తరచూ ఒరిస్సా నుంచి



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

గంజాయి రవాణా చేస్తున్నాడు. ముబారక్ సాయంతో ఒరిస్సా నుంచి బెంగళూరుకి 48 కేజీల గంజాయిని బస్సుల్లో తీసుకుపోతుండగా నరేంద్రనాయక్, లైచన్‌నాయక్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 29 లక్షల విలువ చేసే 48 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్బీబీ జేసీ టీం ఇన్‌స్పెక్టర్ వంశీధర్ సమాచారం మేరకు కేరళ రాష్ట్రానికి చెందిన బేబీ కట్టప్పను అరెస్టు చేశారు. తాను రాజమండ్రికి చెందిన సలీం అనే వ్యక్తి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి కేరళ రాష్ట్రానికి తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు కట్టప్ప పోలీసులుకు తెలిపాడు. బేబీ కట్టప్పను 8 కేజీల 300 గ్రాములు గంజాయిని బస్సులో తీసుకుపోతుండగా స్వాధీనం చేసుకొని అరెస్టు చేశాడు. మొత్తం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.34 లక్షల విలువైన 56 కేజీల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై చేస్తున్న నిందితులను పట్టకోవడంలో ప్రతిభ చూపిన శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్బీబీ సిఐ కె.వంశీధరర్, టంగుటూరు ఎస్ఐ ఏ.నాగేశ్వరరావును జిల్లా ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించినట్లు డిఎస్‌పి ఎం.కిషోర్‌బాబు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరుకు చెందిన 22 కుటుంబాలు, ఇద్దరు వాలంటీర్లు ఆదివారం టిడిపిలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో మడతల దశరథ రామిరెడ్డి, సంగటి గోపి రెడ్డి, గుడిపాటి మురళీమోహన్ రెడ్డి ,కోడూరి శివరామిరెడ్డి,గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి ,అచ్చాల బ్రమ్మారెడ్డి, అచ్చాల శ్రీనివాసులు రెడ్డి,దేవిరెడ్డి. రమణారెడ్డి, మడతల కష్ణారెడ్డి,తమ్మనేని కొండారెడ్డి,గంజి శ్రీనివాసులు రెడ్డి,గంజి వీరారెడ్డి, అమ్మిరెడ్డి అరవింద రెడ్డి,కర్నాటి రమణారెడ్డి, అచ్చాల రాము రెడ్డి, తమ్మనేని అయ్యప్ప ,కొండారెడ్డి భూమిరెడ్డి వెంకటయ్య ,చిన్న, ఉస్తుమూరి చిన్న చెన్నారెడ్డి,తమ్మనేని నరసింహారెడ్డి, ఎర్రముద్దల చిన్న కష్ణారెడ్డి, నరాల వెంకటేశ్వరరెడ్డి, నరాల వెంకటరెడ్డి,రాగిపిండి రాయుడు, పిచ్చిరెడ్డి, వాలంటీర్లు తమ్మనేని రవీంద్ర రెడ్డి ,వెంకటరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని సురేంద్ర, ఖాదర్, బ్రహ్మారెడ్డి, ఈదర రవికుమార్, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి.నారాయణ పాల్గొన్నారు.

వెలిగండ్ల : మండల పరిధిలోని రామగోపాలపురం సర్పంచి బొబ్బ తిరుపతమ్మ, మరో 30 కుటుంబాల వారు ఆదివారం టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, బొబ్బ రమణారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గవదకట్ల హరికష్ణ, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మొటాటి వెంకటసుబ్బారెడ్డి, మీనిగా కాశయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : మండల పరిధిలోని మురారిపల్లికి చెందిన వైసిపి నేత బాశం లక్ష్మిరెడ్డి తన అనుచరులతో కలిసి టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎరిక్షన్‌బాబు వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, సుబ్బారెడ్డి, ఒంగోలు ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, బొడ్డు చిన్న ఆంజనేయరెడ్డి, కైపు వెంకటరెడ్డి, కైపు బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో కొత్తపల్లి ప్రకాశం, మరో 10 వైసిపి కుటుంబాల వారు టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎరిక్షన్ బాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

కంభం రూరల్ : స్థానిక అర్బన్ కాలనీ చెందిన మైనార్టీ కుటుంబాల వారు ఆదివారం టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో షేక్ ఖాజా మొహిద్దిన్, షేక్ మున్నా, షేక్ బాబు, షేక్ షంషీర్, షేక్ ఖాదర్ బాషా, షేక్ కరిముల్లా, షేక్ ముస్తఫా, షేక్ ఖాజాపీర్, సయ్యద్ రసూల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ షబ్బీర్ అలీ, షేక్ బాబు, షేక్ ఫయాజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిమల్లికార్జున, నూరుల్లా ఖాద్రి, జిలాని పాల్గొన్నారు.

సిఎం బహిరంగ సభకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో ఈనెల 6న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఖరారైంది. అందులో భాగంగా బహిరంగ సభ నిర్వహించేందుకు అవసరమైన స్థలాన్ని స్థానిక లలితా నగర్ వెంచర్‌ను లోని ఖాళీ స్థలాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని హెలిప్యాడ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ పరిసరాల్లోని హెలిప్యాడ్‌ను పరిశీలించారు. సభ నిర్వహించే లలితా నగర్ వెంచర్‌లో ఎటువైపు వేదికను ఏర్పాటు చేయాలి, గ్యాలరీలు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే అంశాలు పరిశీలించారు. తొలుత రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని వేగవంతంగా గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఇపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, నాయకులు మెడబలిమి రాజశేఖర్, బొర్రారెడ్డి, గురిజేపల్లి వలి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి : తాటిపర్తి

పెద్దదోర్నాల : జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని కొర్రపోలు, నల్లగుంట్ల గ్రామాల్లో మన ఊరు-మన చంద్రశేఖర్ అన్న కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టనన్ని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో జగనన్న ప్రవేశ పెట్టారన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ జగనన్నను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. తొలుత మంతనాలమ్మ దేవాలయంలో పూజలు



మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు అమ్మిరెడ్డి రామిరెడ్డి, మజీద్, మొద్దు తిరుపతయ్య, శ్రీనివాసరెడ్డి, కాశిరెడ్డి, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ‘కందుల’ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాల పునర్విభజనలో వైసిపి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందన్నారు. గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గం లోని మండలాల ప్రజలకు సుమారు 200 కిలో మీటర్ల దూరంలో జిల్లా కేంద్రమైన ఒంగోలు ఉందన్నారు. సుదూరంగా ఉన్నందున పాలనా సౌలభ్యం అందుబాటులో లేదన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పాలనా సౌలభ్యం లభిస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం కోసం అందరూ పనిచేయాలని కోరారు. 35వ వార్డులోని ఆదర్శ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో కందుల నారాయణరెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బి.రాఘవరెడ్డి, సిహెచ్ శేఖరరెడ్డి, యేర్వ శ్రీరామిరెడ్డి, కందుల రమణారెడ్డి, కందుల శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకెళ్లి కార్మికుడు మృతి

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

చేపల వేటకు వెళ్లి ఓ కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని వేములకోట వద్ద గుండ్లకమ్మ నదిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొప్పరాజు కాశయ్య(27) ఎనామిల్లు పలకల ఫ్యాక్టరీలో కార్మికుడి పనిచేస్తున్నారు. గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ నదిలో చేపల వేటకు వెళ్లి వెళ్లాడు. చేపల వేటాడుతున్న సమయంలో ప్రమాద వశాత్తు నీటి గుంతలో పడిపోయాడు. ఊపిరి ఆడక పోవడంతో మృతిచెందాడు. మధ్యాహ్నం 3 గంటల సమయములో గొర్రెల కాపరులు కాశయ్య గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు. మృతుడి బంధువులు గుండ్లకమ్మ వద్ద వెళ్లి మతదేశాన్ని ఇంటికి తీసుకొచ్చారు. మృతుడికి భార్య భూదేవి, కుమారుడు ప్రశాంత్ ఉన్నాడు.

పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి


పొగాకు క్యూరింగ్ సమయంలో ప్రమాద వశాత్తు పొగాకు అల్లిక జారి మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగడంతో పొగాకు బ్యారన్ దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని నెన్నూరుపాడు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మారెడ్డి పిచ్చిరెడ్డి బ్యారన్‌లో పొగాకు క్యూరింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో పొగాకు అల్లిక కర్ర మొద్దుగొట్టంపై జారి పడడంతో మంటలు చెలరేగాయి.దీంతో బ్యారన్‌లో ఉన్న పొగాకు కర్రలు, టైర్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానికులు ప్రమాదం గురించి అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి అందించారు. అగ్నిప్రమాక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2.5 లక్షల ఆస్థి నష్టం జరిగినటుల అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు.

అదుపు తప్పి ఆటో బోల్తా..

ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ఆటో అదుపు తప్పి చెట్టును ఢీకొని బోల్తా ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సిఎస్‌పురం-కనిగిరి రోడ్‌లోని రామాపురం అడ్డరోడ్డు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. మైలుచర్ల గ్రామానికి చెందిన కూలీలు మిరపకాయలు కోసేందుకు ఆటోలో పెద్దగోగులపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా రామాపురం అడ్డరోడ్డు వద్ద ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో ఆటో డ్రైవర్ వీరపనేని రామలింగయ్య, కె.లక్ష్మీదేవి, కె.చంటమ్మ, కె.సుబ్బమ్మ, కె.చందు, ఆర్.కొండమ్మ అనే వారు గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం పామూరు వైద్యశాలకు తరలించారు.



బముమతి అందజేస్తున్న స్కూల్ డైరెక్టర్లు సుశీల, సింధూ

అట్టహాసంగా ‘కార్నివాల్’

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ పరిధిలోని బోడపాడు రోడ్డులోని రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్‌లో ‘కార్నివాల్’ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ వెన్నా నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రకరకాల ఆటలు, పాటలు, సంగీతం పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులుపాల్గొని ఆనందించారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ వెన్నా నాగార్జునరెడ్డి, డైరెక్టర్లు సింధు, వెన్నా సుశీల బహుమతులు నిర్వహించారు. కార్నివాల్ ప్రోగ్రాం తొలిసారిగా నిర్వహించడంతో చూపరులను ఆకర్షించింది.



పథకాలు సాధించిన శ్రీవివేకా విద్యార్థులు

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

చిలకలూరిపేటలోని వాసవి గార్డెన్ మోడరన్ షాపింగ్ మాల్ నందు ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో వివేక స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్నట్లు కరాటే మాస్టర్ కావూరు నరేందర్ రెడ్డి తెలిపారు. కటాస్ విభాగంలో 6వ తరగతి విద్యార్థిని ఎస్ తేజస్విని, పటాస్ వైట్ బెల్ట్ విభాగంలో 5వ తరగతి విద్యర్థి సిహెచ్ హరీష్ బంగారు పతకాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో యూకేజీ పి మణికంఠ వెండి పథకం సాధించినట్లు తెలిపారు.



టిడిపి నుండి వైసీపీలోకి ఆహ్వానిస్తున్న అశోక్ బాబు

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం తుడిమెళ్ళ గ్రామం నుండి టిడిపికి చెందిన 15 కుటుంబాలు వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు సమక్షంలో ఆదివారం వైసీపీలో చేరారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుల, మతలకు అతీతంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలకు ఆకర్షితులై వైసీపీలో పని చేయాలని నిశ్చయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వైసిపిలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాను ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



స్టాపర్స్ బోర్డు బహుకరించిన నటరాజ్ జువెలరీ సిబ్బంది

పోలీస్‌స్టేషన్‌కు స్టాపర్ బోర్డులు

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల నటరాజ్ జువెలరీ అధినేత కొత్తమాసు కుమార్ వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు నాలుగు స్టాపర్ బోర్డులను ఆదివారం బహూకరించారు. ఎస్ఐ జి సురేష్‌కు జ్యువెలరీ సిబ్బంది అందజేశారు. 216 జాతీయ రహదారిపై స్టాపర్స్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా నటరాజ్ జ్యువెలరీ ఇచ్చారని, ఇప్పుడు మరో నాలుగు బోర్డులు ఇచ్చారని తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్యామ్ పాల్గొన్నారు.

మైనారిటీ మోర్చా ఇన్‌ఛార్జిగా బేగ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బాపట్ల పార్లమెంటు ఎన్నికల పరిశీలకులుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన యాకల్లి బేగ్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదగా నియామక పత్రాన్ని ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ సౌజన్యంతో ఉపాధ్యక్షులు షేక్ ఖుద్దూస్ ఆశీస్సులతో లభించిన పదవికి తన వంతు న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం



చీరాలలో పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచి టి కృష్ణమోహన్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక పిహెచ్సి పరిధిలో 11పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పిహెచ్‌సి డాక్టర్ బాలరాజు తెలిపారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు. స్థానిక రోటరీ భవన్లో జరిగిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఎవి సురేష్ బాబు, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, డాక్టర్ శివరామకృష్ణ, కొత్త శ్రీనివాసరావు (వాసు), నున్న నాగేంద్రరావు, ఖదీర్ భాష, ప్రతి వెంకట సుబ్బారావు, వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, పొగడదండ రవికుమార్, పి శ్రీనివాసరావు, శ్యామ్, డాక్టర్ దివి పవన్, బండార్ రాజేష్, గలబా వీరబ్రహ్మం, అంగన్‌వాడీ టీచర్ ప్రసన్న, ఆశ వర్కర్ మాణిక్యమ్మ పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని 21గ్రామాల్లో ఐదేళ్లలోపు 5,026 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని టార్గెట్ పెట్టుకోగా మొదటి రోజైన ఆదివారం 4,858మందికి పోలియో చుక్కలు వేశారు. సోమ, మంగళ వారాల్లో మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని పిహెచ్‌సి డాక్టర్ శివ చెన్నయ్య తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బాల రాజేశ్వరి, సిహెచ్‌ఓ భారతి, హెల్త్ ఎడ్యుకేషన్ అనురాధ, సూపర్వైజర్లు హరిబాబు, మదర్సా, రమాదేవి, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలో ఐదేళ్లలోపు 1991మంది పిల్లలు ఉండగా ఆదివారం 1912మందికి ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేశారు. హై రిస్కు ప్రాంతాలైన కోళ్ల ఫరాలు, ఇటుక బట్టీలు దగ్గర ఉండే 26మందికి పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారి పి శ్రీహర్ష మాట్లాడుతూ చిన్న బిడ్డలకు పోలియో చుక్కలు వేయించి పిల్లలకు అంగవైకల్యం లేకుండా చూడవసిన భాద్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ ప్రసాద్, సూపర్ వైజర్లు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక పిహెచ్‌సి అభివృద్ధి సలహా మండలి చైర్మన్ ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయభాస్కరి చేతుల మీదగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెల్లటూరు పిహెచ్‌సిలో డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి, భట్టిప్రోలు, మైలవరం సర్పంచులు ధార రవికిరణ్మయి, మాచర్ల కోటేశ్వరరావు, పిహెచ్‌సి డాక్టర్ డిఎల్ పద్మజా, ప్రసన్న, మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

సంతమాగులూరు : పిహెచ్‌సి పరిధిలో పల్స్ పోలియో విజయవంతం అయ్యిందని పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. పిహెచ్‌సి ఆవరణలో చుక్కల కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. పిహెచ్‌సి పరిధిలోని 34కేంద్రాల్లో అంగన్‌వాడి, పాఠశాలల్లో 85శాతం పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. రెండు మొబైల్ టీంలను ఏర్పాటు చేశామని అన్నారు.

కొల్లూరు : మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీ ప్రాధమిక పాఠశాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచి టీ కృష్ణమోహన్ ఆదివారం ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ప్రమీల ఆశా వర్కర్ కె హేమలత, అంగన్‌వాడీ టీచర్ మద్దాల భాగ్యమ్మ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : పోలియో కార్యక్రమాన్ని కావూరు, కనగాల పిహెచ్‌సి పరిధిలోని 16 పంచాయతీల్లో రేపల్లె వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈపూరు గణేష్ చెరుకుపల్లిలో ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : యద్దనపూడి, ద్రోణాదుల పిహెచ్‌సిల పరిధిలోని మార్టూరులో వైద్య సిబ్బంది నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైనట్లు డాక్టర్ హర్ష, డాక్టర్ నిహారిక, డాక్టర్ దివ్వలహరి, డాక్టర్ రేష్మా తెలిపారు. యద్దనపూడి పిహెచ్సి పరిధిలో 29 బూతుల పరిధిలో 4654 మంది చిన్నారులకు 4562మందికి పోలియో చుక్కలు వేశారు. ద్రోణాదుల పిహెచ్సి పరిధిలో 19 బూతుల్లో 3587 మందికి 3484 మందికి, రెండు మొబైల్ కేంద్రాల్లో 174, మొబైల్ యూనిట్ ద్వారా 10 మందికి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమాల్లో యద్దనపూడి, ద్రోణాదుల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఝాన్సీలక్ష్మి, ఆంజనేయరావు సిబ్బంది పాల్గొన్నారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక పిహెచ్‌సి పరిధిలో 3396 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి టి అంజలి తెలిపారు. 3357 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం ఉండగా 15 సెంటర్లు ఏర్పాటు చేసి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశామని అన్నారు. క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కార్యదర్శి జెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి చుండి సాంబశివరావు, డాక్టర్ ఆలా శ్రీకృష్ణమూర్తి, షేక్ మోదిన్‌బాష, మద్దినేని హనుమంతరావు, డాక్టర్ జి భానుప్రకాశరావు, సిహెచ్‌ఓ కోటేశ్వరరావు, పిహెచ్‌ఎన్ సహస్ర పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అమర్తలూరు సర్పంచి దేవరకొండ రాము పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యానికి, దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

చీరాల : పోలియో చుక్కలు వేయించి పిల్లల భవిష్యత్తును కాపాడాలని కౌన్సిలర్, బిసి సేన మహిళ అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి అన్నారు. పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అన్నీ సచివాలయాల్లో, బస్టాండు, రైల్వే స్టేషన్, పాఠశాలల్లో 5ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కార్యక్రమంలో మల్లెల లలిత రాజశేఖర్, మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్ కుమార్, డివి సురేష్, సత్యనారాయణ, బాల వెంకటేశ్వరరావు, ప్రతాప్, సురేష్, రామారావు, స్టాఫ్ సునీత, కుమారి, రాధా గ్రేస్ పాల్గొన్నారు.

పామూరు : నేడు ప్రపంచ వైద్య రంగం పోలీయోను అరికట్టే స్థాయికి ఎదగడం మానవజాతికి గర్వకారణమని ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని అంకాలమ్మ వీధి నందు జాతీయ పల్స్ పోలియో కార్యకమంలో భాగంగా పట్టణ రెండో ప్రదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ రవళి ప్రియాంక, ఎఎన్ఎం ఒంగోలు ప్రేమమ్మ, సిహెచ్‌ఓ సురేష్, కష్ణవేణి, అంగన్‌వాడి కార్యకర్త ధనలక్ష్మి, ఆశలు లావణ్య, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో పల్స్ పోలియా కేంద్రాన్ని కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి రాంబాబు, గట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, చాంద్ బాషా, బుజ్జీ, అంబాటి కొండారెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, సిహెచ్ మహేష్, బోయొళ్ల మహేష్, తిరుపతి ఎర్రపు, అంబరపు లక్ష్మీ నారాయణ్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పోలు సుధాకర్‌రెడ్డి, జక్కు శ్రీనివాసరెడ్డి, హాజీ గౌస్, కాలేషా ప్రారంభించారు.

పొదిలి : మండలంలో 98.3శాతం పోలియో చుక్కలు పూర్తిచేసినట్లు ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుగుణ్ కుమార్ తెలిపారు. 47పోలీయో కేంద్రాల ద్వారా 6716 మంది 5ఏళ్లలోపు పిల్లలకు గాను 6602 మందికి పోలీయో చుక్కలు వేయించినట్లు వివరించారు. ఆయా కేంద్రాల పరిధిలోమాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరిసింహారావు, నగర పంచాయతీ వైసిపి అద్యక్షురాలు ఎస్‌కె నూర్జాహాన్ బేగం, గుంటూరి నాగిరెడ్డి, డాక్టర్ శరత్, డాక్టర్ జగదీష్, గూడూరి వినోద్ కుమార్, భాను చందర్, బండి అశోక్, ఏఎన్ఎం కె విజయ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆయాలు, ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల నాయకులు పాల్గోని పిల్లలకు పోలీయో చుక్కలు వేయించారు.

పర్చూరు : స్థానిక బొమ్మల సెంటర్లో పోలియో చుక్కలు శిబిరం రోటరీ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. సిబ్బందికి రోటరీ ఆధ్వర్యంలో ఆహారం ఏర్పాటు చేశారు. దండా శ్రీనివాసరావు, డాక్టర్ బి స్రవంతి, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కొల్లా శివ రామ కృష్ణ ప్రసాద్, దండా శ్రీనివాసరావు, కోడూరి సుబ్రహ్మణ్య చారి, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, తేళ్ల రమేష్ చంద్ర పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న రేపల్లె వైసిపి ఇన్‌ఛార్జి గణేష్



మార్టూరులో పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

సైన్స్ అభివృద్ధి ఫలాలు సామాన్యునికి చేరాలి

శ్రీ గౌతమీ విద్యాసంస్థల అధినేత ఎం వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - చీరాల

సైన్స్ నిత్య జీవితానికి నిదర్శనమని శ్రీ గౌతమీ విద్యా సంస్థల అధినేత ఎం వెంకటేశ్వర్లు (ఎం) పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (అప్ కాస్ట్) బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తితో కలిసి ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రజలకు ఉపయోగకరమైన ప్రయోగాలు చేయడం అభినందనీయమని అన్నారు. దేశంలో ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది మరిన్ని కొత్త ఆలోచనలు, ప్రయోగాలతో సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల ప్రతిభ, మేథాశక్తిని అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నిశిత పరిశీలన, ప్రయోగాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. సైన్స్ అభివృద్ధితోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చేందుకు సైన్స్ పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గవిని మణికుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సైన్స్ ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎం వెంకటేశ్వర్లు

సమైక్యంగా ఉద్యమిద్దాం


ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ప్రజాశక్తి - మార్కాపురం

సమాజంలో నేటికీ కొనసాగుతున్న సనాతన సాంప్రదాయాలపై సమైక్యంగా ఉద్యమిద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక భగత్ సింగ్ నగర్ లో ఆదివారం సభ నిర్వహించారు. సభలో ఆమె మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన స్త్రీని అనగదొక్కే భావజాలం సనాతనమైనదని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితమై, మగవారికి సేవ చేసుకునే వారిగా ఉండాలని సనాతన సాంప్రదాయం బోధిస్తుందన్నారు. సంఘసంస్కర్తలు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా సనాతన సాంప్రదాయాలకు కొంత మేరకు సమాధి కట్టగలినట్లు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అవి తిరిగి విజంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మార్కాపురం పట్టణ కార్యదర్శి డి.శారా, ఐద్వా నాయకులు సిహెచ్ .ప్రమీల, జువ్వాజి మార్తమ్మ, ఎం. యోహానమ్మ , కె.రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల రమాదేవి



వధూవరులను ఆశ్వీరదిస్తున్న శిద్దా సుధీర్‌కుమార్

వివాహ వేడుకల్లో 'శిద్దా'

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆనంద్ గ్రానైట్ అధినేత డాక్టర్ పర్వతరెడ్డి ఆనంద్ కుమార్తె శ్రీదేవి ,క్రిస్టోస్ జెన్నటి వివాహ వేడుకలు చిన్నగంజాంలోని సీతారామ ఆలయంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిడి బోర్డు డైరెక్టర్ సుధీర్‌కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశ్వీరదించిన వారిలో శ్రీధర్ ఆనంద్ ఆయన సతీమణి డాక్టర్ సుందరామణి బాలామణికుమారి, విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆర్ఎం.గోనెల, విశ్రాంత డిజిపి ప్రమోద్ కుమారి,మైన్స్ డిడిఎ జగన్నాధరావు, విజిలెన్స్ ఏడీ ఈరేష్, వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, గెలాక్సీ గ్రానైట్ ఓనర్సు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు చలువాది బదరినారాయణ, పెరల్ గ్రానైట్ అధినేత చలువాది నాగరాజా, జ్యూబిలీ గ్రానైట్ అధినేత ఎల్‌టి. నన్వానీ,జమ్ గ్రానైట్ అధినేత వీరమణి, కృష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా హనుమంతరావు, వీరభద్ర గ్రానైట్ అధినేత ప్రతాపరెడ్డి, ఆనంద్ గ్రానైట్ మేనేజర్లు గనిమిశెట్టి కృష్ణ, కోదండపాణి, దస్తగిరి ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నంలోని శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ ఒంగోలులోని శ్రీరామ్ మల్లీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎముకలు, కీళ్లు, నరాలు, స్త్రీల సమస్యలు, గర్భిణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, దగ్గు, నెమ్ము, ఆయాసం, ఛాతి, ఊపిరితిత్తులు, చిన్న పిల్లలు, ఇఎన్‌టి, దంత సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్, ఫిజియో థెరపి సమస్యలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంజదేశారు. అదేవిధం ఈసీజీ, గుండె పరీక్ష, బిపి, షుగర్, యూరిక్ యాసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష నిర్వహించారు. పల్స్ ఆక్సీ మీటర్ పరీక్షలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరి కష్ణ ప్రసాద్, సాధారణ వైద్యులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వర రావు, వినుకొండయ్య , మహేంద్ర కుమార్ వర్మ, ప్రదీప్ వర్మ, పట్టపు ప్రకాశం, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, చిరంజీవి, రవి, నాగరాజు, సూపర్ వైజర్ కొక్కిలిగడ్డ శ్రీను, మాల్యాద్రి, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలో నీటి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు డిమాండ్ చేశాడు. సిపిఎం కనిగిరి పట్టణ కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసికేశవరావు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరా గత వారం రోజులుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిచి పోయిటన్లు తెలిపారు. 9, 16 వార్డులు ఇందిరా కాలనీ, బీసీ కాలనీ, సాయి నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరణ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే స్థానికులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఏడుకొండలు, ఎస్‌కె. బషీరా, నరేంద్ర, కాశయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశవరావు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వెలిగండ్ల

టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి తన తండ్రి పేరు మీద శ్యామల వెంకట్‌రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు సాయం అందించడం అభినందనీయమని టిడిపి కనిగిరి కనిగిరి నియోజక ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక కెనరా బ్యాంకు వద్ద శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోన ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గవరగట్ల హరికష్ణ, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మొటాటి వెంకట సుబ్బారెడ్డి, మీనిగా కాశయ్య, కొండ్రు విజయభాస్కర్ రెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, రాజగోపాల్, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

'స్పందన' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- రాచర్ల

మార్కాపురంలో అబాకస్ మరియు వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షల్లో స్థానిక స్పందన హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. షేక్ నజీర్ బాషా, ఎం.వర్షిత్, ఆర్జ మనీశ్వర్ రెడ్డి, త్రినాథ్ నాయుడు, నాగ సురేంద్ర షేక్ సమీర్ పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి మెంమెటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా స్పందన విద్యాయ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విద్యతో పాటు ప్రత్యేకంగా అబాకస్, వేదిక్ మ్యాథ్స్ కోచింగ్‌లో తమ విద్యార్థులు జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి- దర్శి

ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. స్థానిక శ్రీకరం ఫంక్షన్‌హాల్‌లో ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రఘురామయ్య, రమాదేవి, ఉపాధ్యాయులు ఖాదర్ మస్తాన్, రామాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం 8వ వార్డులో నిర్వహించిన మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు శివప్రసాద్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం శివ ప్రసాదర్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మోహన్‌రెడ్డి, వీసీరెడ్డి, జ్యోతి, నాయకులు శివారెడ్డి, నరసింహారెడ్డి, కేవీరెడ్డి, సద్దిపుల్లారెడ్డి, ఎంపీపీ గోళ్ళ పాటి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదర్‌రెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దొనకొండ

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని సిఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య విమర్శించారు. స్థానిక వివేకానంద పాఠశాల ఆవరణలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి టి. రంగారావు ఆధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. తమ సమస్యల పరిష్కారంకు పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పెయిటింగ్ వర్కర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ కరిముల్లా, ప్రధాన కార్యదర్శిగా తప్పెట్ల శేషరావు, ట్రెజరర్స్‌గా కాటే బాలాజీ, షేక్ షకిల్, సహాయ కార్యదర్శిగా బిల్లా లింగయ్య, కమిటీ సభ్యులుగా పాపారావు, రాజశేఖర్, అంబడిపూడి వెలుగొండయ్య, నాసర్, రమేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెయింటర్లు ముక్తర్‌ఖాన్, బిల్లా సాయి, రెహమాన్, కోటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా : దద్దాల

ప్రజాశక్తి -కనిగిరి

బెంగళూరులో వైసిపి నాయకులతో ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి నారాయణ యాదవ్‌కు బెంగులూరులో ఉన్న కనిగిరి ప్రాంత వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగున్న శాసనసభ ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. తన గెలిపిస్తే కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. వలసల నివారణకు కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్‌పిటిసిల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, సిఎస్‌పురం జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైసిపి నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, తోమాటి మాధవరావు, ఓకే.రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పాలుగుల్ల మల్లికార్జున రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, కురుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దద్దాల నారాయణను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

డాక్టర్ దద్దాలకు ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి - సిఎస్.పురం

సిఎస్.పురం మండలం అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల నారాయణరెడ్డి, భారతి స్వగహంలో వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు ఆదివారం ఆత్మీయ స్వాగతం పలికారు. బెంగళూరులో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశానికి పాల్గొనందుకు వెళ్లిన దద్దాల నారాయణ యాదవ్‌ను ముత్యాల నారాయణరెడ్డి తమ స్వగృహంలో అల్పాహార విందుకు ఆహ్వానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో సిఎస్‌పురం మండల వైసిపి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు

నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

ప్రకాశం బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీగా, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చీరాల నుండి ప్రాతినిధ్యం వహించిన చెరుపాటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం తీరని లోటని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక రోటరీ ఇండోర్ స్టేడియంలో ఆయన సంతాప సభ ఆదివారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ గతంలో ఎపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చీరాల నుండి ప్రాతినిధ్యం వహించి జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీలను నిర్వహించి బ్యాట్మెంటన్ అసోసియేషన్‌కు గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. నాగేశ్వరావు బ్యాడ్మింటన్ అసోసియేషన్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బండారుపల్లి హేమంత్ కుమార్, కరణం పున్నయ్య చౌదరి, డాక్టర్ హనుమాన్ రామకృష్ణ, పి సురేష్ కుమార్, పురుషోత్తం, మూర్తి, నాంచారయ్య, కృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమాయున్ కబీర్ సానుభూతి తెలిపారు.


గూడవల్లిలో టిడిపి పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేతలు

గూడపల్లిలో ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండలంలోని గూడవల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, పోషడుపు కుమారస్వామి టిడిపి సంక్షేమ పథకాలను గ్రామస్థులకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే టిడిపిని గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు పురోగమిస్తుందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ, తాత ఏడుకొండలు, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, పేరం శంకర్ బాబు, అనగాని శివ పాల్గొన్నారు.


మృతి చెందిన కల్లుగీత కార్మికుడు సుబ్రహ్మణ్యం

చెట్టుపై నుండి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు జారిపడి కల్లుగీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కనగాల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బెల్లంకొండ సుబ్రమణ్యం అనే కల్లుగీత కార్మికుడు గ్రామంలోని ఎస్టీ కాలనీ సమీపంలో కల్లు గీయడానికి చెట్టు ఎక్కుతుండగా జారిపడి అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించారు. రాజోలు ఎంపిటిసి పీట రాంబాబు, పొన్నూరు ఆశ పరామర్శించి ప్రభుత్వపరంగా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయంలో సమస్యల తిష్ట

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమస్యలు తీష్ట వేశాయి. ప్రభుత్వం సొంత భవనంగా ఉన్న కార్యాలయానికి వెళ్లేందుకు సరైన రహదారి మార్గం లేదు. రేపల్లె ప్రాజెక్టు కింద పనిచేసిన అంగన్‌వాడీ కేంద్రాలు బాపట్ల జిల్లా ఏర్పాటుతో అమర్తలూరు ప్రాజెక్టు కిందకు వచ్చాయి. దీంతో నియోజకవర్గంలోని చుండూరు, అమృతలూరు, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలోని సుమారు 300కు పైగా అంగన్వాడీ కేంద్రాలకు ఈ ప్రాజెక్టు కార్యాలయం పనిచేస్తుంది. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రతినెల ప్రాజెక్టు, సెక్టార్ సమావేశాలు జరుగుతూ ఉంటాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే నూతన విధానాలు, కొత్త యాప్‌లు, ప్రభుత్వ అమలు చేస్తున్న పౌష్టికాహార వినియోగ రికార్డులు, దానికి అనుబంధంగా ఉన్న వివిధ రకాల రికార్డులపై కార్యకర్తలకు సూపర్వైజర్లు, సిడిపిఓ ద్వారా అవగాహన కల్పిస్తూ ఉంటారు. అంశాలను కార్యకర్తలు అవగతం చేసుకొని వాటిని అమలు చేయాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో అమృతలూరు ఐసిడిఎస్ కార్యాలయం అణువుగా లేకపోవడంతో కార్యకర్తల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యాలయ భవనంలో కొంత భాగం పౌష్టికాహార


అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం

సరుకులు నిల్వకు గోదాము ఏర్పాటు చేయగా మరికొంత భాగంలో సిడిపిఓ కార్యాలయ గది, రికార్డ్ అసిస్టెంట్ గది, సూపర్వైజర్లు విధులు నిర్వహించుకునేందుకు ఒక హాలు మాత్రమే ఉన్నాయి. అంగన్‌వాడీలకు ప్రతినెల ఏర్పాటు చేయాల్సిన ప్రాజెక్టు సమావేశాలు జరుపుకునేందుకు ఎలాంటి సమావేశ మందిరం లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా సమావేశాలు జరిగే పరిస్థితి లేదు. దీంతో అధికారులు సమాచారం ఇచ్చి సరిపెట్టుకుంటున్నారు. సమావేశాలు జరిపి అవగాహన కల్పించే పరిస్థితి లేకపోవడంతో కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది.

బిక్కుబిక్కుమంటూ....

అమర్తులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంకు వెళ్లడానికి ప్రధాన రహదారి నుండి 100మీటర్లపైగా దూరం ఉంటుంది. ఈ మార్గంలో ఇరువైపుల పురాతన గృహాలు శిధిలమై పిచ్చి కంప పెరిగి రాకపోకలకు మహిళలు భయభ్రాంతులకు గురవుతూ ఉంటారు. రహదారిలో వెళ్లేటప్పుడు ఎటు నుంచి ఎలాంటి పాములు, జెరులు అడ్డువస్తాయోనని ఆందోళనకు గురవుతూ ఉంటారు. ఏదో విధంగా కార్యాలయానికి చేరుకున్నప్పటికీ ఆయా పనులపై వచ్చే కార్యకర్తలు కనీసం వేచి ఉండటానికి అవకాశం లేదు. కొందరు అక్కడున్న మెట్లపైన, బయట అరుగుల మీద కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. సిడిపిఒలు, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, ఆయా ప్రాంతాల నుండి వచ్చే అంగన్‌వాడీ కార్యకర్తలు తిరిగే రహదారి మార్గాన్ని అటు పంచాయతీ అధికారులు గానీ, మండల అధికారులు కనీస రహదారిని ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా పునర్విభజనతో నియోజకవర్గానికి కేటాయించబడిన అమృతలూరు ప్రాజెక్టు కార్యాలయంలో తిష్ట వేసిన సమస్యలను ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించి కార్యాలయంపై సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసి, రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామంలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఆదివారం పంపిణీ చేశారు. జగనన్న కాలనీల్లో స్థలం మంజూరైన పేదలకు ఇళ్ల స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేసి అనంతరం పట్టాలు వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ పంపిణీ చేశారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో 850మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు అధ్యక్షత వహించారు. సభలో వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వేగవంతంగా రిజిస్ట్రేషన్లు కూడా చేసి పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చడమే సిఎం జగన్ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి యార్ల


పట్టాలు పంపిణీ చేస్తున్న యడం బాలజి

గడ్డ రజిని శ్రీనివాసరావు, సర్పంచులు మధుసూదన్ నాగ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్, వైసీపీ మండల కన్వీనర్ దండా చౌదరి, జెసిఎస్ కన్వీనర్లు పాపారావు, శ్రీకాంత్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎర్రం లక్ష్మారెడ్డి, నాయకులు కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

'జయహో బీసీ'ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - చీరాల

జయహో బిసి ఈనెల 5న మంగళగిరిలో నిర్వహిస్తున్నట్లు టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య తెలిపారు. జయహో బిసి సభ వేదికపై ప్రకటించే బీసీ డిక్లరేషన్ కార్యక్రమంలో వేలాదిగా బిసిలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జయహో బీసీ ఆయన ఆదివారం మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో ఒక్కొక్క బీసీ భవన్ నిర్మాణానికి రూ.5కోట్ల చొప్పున నిధులు ఇచ్చారని తెలిపారు. 1187 మండల కేంద్రాల్లో బీసీ కమిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. బీసీల్లోని అన్ని కులాలకు బడ్జెట్ ఇచ్చి వారి జీవితాలకు భరోసాగా నిలిచినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి దగా, ద్రోహం చేశారని అన్నారు. బీసీలు ఆర్థికంగా స్థిరపడి ఆత్మగౌరవంతో బతికిన రోజునే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వృత్తిపరంగా ఎదగాలనుకునే వారికి వృత్తిపరంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి



సమావేశంలో మాట్లాడుతున్న కొండయ్య

కోసం కార్పొరేషన్ ద్వారా సబ్సిడీలతో కూడిన రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ కౌతరపు జనార్ధన్, నాసిక వీరభద్రయ్య, కావేటి వేణుగోపాల్, గుత్తి వీర ప్రసాదరావు, సాంబయ్య, కారంపూడి పద్మిని, జగదీష్, కోసూరి శ్రీనివాస్, కోటి మోహనకృష్ణ, బందు గురవయ్య, ధోని కనకరాజు, పృధ్వి రామారావు, రావూరి శేషగిరి, మోస హరిబాబు, గోశాల శీను పాల్గొన్నారు.

ఎస్ఐ వెంకటేశ్వర్లుకు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

చీరాల ఒకటో పట్టణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మీసాల వెంకటేశ్వర్లు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు సన్మానించి అభినందనలు తెలిపారు. చీరాల్లోని వివిధ సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో జగన్నాధం యోహాను, జైభీమ్ చంటిబాబు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఇస్తర్ల సుబ్బారావు, శ్యామ్, వెంకట్, అంగలకుర్తి హనుమయ్య, కొమ్మాలపాటి బుజ్జిబాబు పాల్గొన్నారు.


ఎస్ఐ వెంకటేశ్వర్లను సత్కరిస్తున్న వేదిక నాయకులు


జాషువా పురస్కారం అందుకున్న కోటేశ్వరరావు

కోటేశ్వరరావుకు జాషువా అవార్డు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆరేపల్లి ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయులు మరదాపు కోటేశ్వరరావు జాషువా కళా భూషణ్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతి మినీహాలు నందు ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహాకవి గుర్రం జాషువా పురస్కారం "కళా భూషణ్" అవార్డు అందుకున్నారు. సుప్రసిద్ధ కవి, వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ కొలకలూరి ఐనాక్, సభాధ్యక్షులుగా, సినీ గేయ రచయిత, సుప్రసిద్ధ కవి, కళా రత్న డాక్టర్ చిన్ని కృష్ణ చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ సంగీతం, సాహిత్యం, కవి, రచన, హార్మోనియం, హరిచంద్ర, గయోపాఖ్యానం, చింతామణి, రామాయణం, డ్రామాల్లో పాత్రలు, టిటిడి దేవస్థానంలో ఉపన్యాసాలు, భజనలు, ఆధ్యాత్మికవేత్త, సంగీత కుటుంబం, ఉత్తమ ఉపాధ్యాయునిగా అనేక అవార్డులు అందుకున్న మరదపు కోటేశ్వరరావు కళా భూషణ్ అవార్డు అందుకోవడం అభినందనీయమని ఎంఇఒ నవీన్ కుమార్ లాజర్, ఉపాధ్యాయులు కాటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

రేస్ బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - వేటపాలెం

బైక్ రేసుల సంస్కృతి పట్టణం నుండి పల్లెలకు పాకుతుంది. బైక్ రేసర్ల పోటీలను పోలీసులు ఆదివారం పసిగట్టారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీ పట్టిసుబ్బయ్య పాలెం రోడ్డు నుండి బీచ్‌కి వెళ్లే వైపు బైక్ రైసులు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వాసనీయ సమాచారం అందింది. ఎస్ఐ జి సురేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. బైక్ రేసర్లు పోలీసుల రాకను గమనించి ఎక్కడ బైకులు అక్కడ వదిలేసి పరుగులు అందుకున్నారు. స్థలంలో దొరికిన ఏడు బైకులను సీజ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు. జూదం ఆడే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


స్వాదీనం చేసుకున్న బైకులు



నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న అన్నా కృష్ణ చైతన్య

సభకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - పొదిలి

ఈ నెల 10న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మేదరమెట్లలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సిద్ధం సభకు వైసిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని మార్కాపురం నియోజకవర్గం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. స్థానిక వైసిపి కార్యాలయం నందు కార్యాచరణ నిమిత్తం జరిగిన సమావేశంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలతో సిద్ధం సభకు తీసుకోవాల్సిన చర్యలు నాయకులు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పొదిలి మండల, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం, ఆనికాళ్ల ఈశ్వరరెడ్డి, ఆవులవెంకట సుబ్బారెడ్డి, వర్షం ఫిరోజ్, శింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సిసికెఆర్ శ్రీను పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న గునుపూడి భాస్కర్

వ్యాపారుల వివాదం పరిష్కారం

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలో గత ఆరు, ఏడు నెలలుగా సెల్‌ఫోన్ వ్యాపారుల మధ్య ఉన్న వివాదాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆదివారం పరిష్కరించారు. అతి సున్నితమైన వ్యాపార లావాదేవీలలో విశ్వనాధపురంలోని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులకు అమ్మకాలలో వివాదం కాస్త ముదిరి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. ఈ విషయంపై ఆయా వ్యాపారులు టిడిపి నాయకుడు గునుపూడి భాస్కర్‌ను ఆశ్రయించారు. ఈమేరకు భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం విశ్వనాధపురంలోని వాసవి భవన్‌లో ఉభయులను కూర్చోబెట్టి భాస్కర్ తనదైన శైలిలో వారికి నచ్చజెప్పి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యను పరిష్కరించే విషయంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, టిడిపి జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ రసూల్, జిల్లా సెల్ షాప్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకరించారు. సమావేశంలో ముంతాజ్, సెల్ షాప్ యజమాని అల్లా బకాష్ ముల్లా, సందాని యక్కలి సందేశ్, శివ, కారంశెట్టి రవి, ముఖేష్, పవన్, ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణంగవరంలో ప్రభుత్వ వైన్ షాప్ నుండి నిబంధనలను ఉల్లంఘించి షాపులో పనిచేసే పంగులూరుకు చెందిన సేల్స్ మైన్స్ బి జనార్దనరెడ్డి, వలపర్లకు చెందిన పి నరేష్ ఇద్దరు అధిక లాభార్జన కోసం అక్రమంగా 352క్వార్టర్ బాటిల్స్ వివిధ ప్రాంతాల్లో ఎక్కువ లాభానికి అమ్ముకోవడానికి తరలిస్తుండగా ఎస్ఇబి కె తిరుపతిరావు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్ఐ కె రవి, కానిస్టేబుల్స్ కె విజయ్ కుమార్, జె మత్తయ్య, హెూంగార్డ్ కట్ట లక్ష్మీనారాయణ కలిసి వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న 352 క్వార్టర్ బాటిల్స్ సీజ్ చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి అద్దంకి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు

మండల కేంద్రమైన భట్టిప్రోలు ఉన్నత పాఠశాల్లో 1973 - 74 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల్లో నిర్వహించారు. 50ఏళ్ల పూర్తి చేసుకున్న అనాటి విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేసేవారు కొందరుండగా మరికొందరు ఉద్యోగ విరమణ చేశారు. 70మంది 10వ తరగతి విద్యార్థుల్లో ప్రస్తుతం 50మందికిపైగా జీవించి ఉండగా మరికొందరు అనారోగ్య కారణాలు, వృద్ధాప్య కారణాలతో మృతి చెందినప్పటికీ ప్రస్తుతం ఉన్నవారైనా ఏపీ ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో వాళ్లందర్నీ కలుసుకొని అనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకునేందుకే ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఒకరికొకరు పరిచయాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత స్థితిగతులు, కుటుంబ పరిస్థితులు, వారి జీవనశైలి వంటి వివిధ రకాల అంశాలను ఆత్మీయంగా పలకరించుకొని ఆనందాలను పంచుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీరామ కోటేశ్వరరావు, కరస్పాండెంట్ మల్లికార్జునరావు, సూరేపల్లి ఉన్నత పాఠశాల విశ్రాంత హెచ్ఎం రామనాథం రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా పశువులు

- పట్టించుకోని అధికారులు
- వాహనదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి - చీరాల



అంబేద్కర్ భవనం వద్ద రోడ్డుకు అడ్డంగా ఆవులు

పట్టణంలోని వివిధ ప్రధాన రహదారుల్లో ఆవులు ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా తిరుగుతునాయి. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు తీవ్ర ప్రమాద కరంగా మారాయి. అయితే సంబంధిత మునిసిపల్ అధికారులుకు ఎన్నిసార్లు చెప్పిన ఎవరు పట్టించు కోవటం లేదని పట్టణ ప్రజలు అంటున్నారు. బుధవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద పెద్ద సంఖ్యలో ఆవులు రోడ్డుపైనే యుద్ధాలు చేస్తు ఆ ప్రాంత వాసులను భయ భ్రాంతులకు గురిచేసాయి. ఒక వైపు ఆవులు మరో వైపు కుక్కల బెడద పట్టణంలో ఎక్కువగా ఉంది. ఆర్టిసి బస్టాండ్ దగ్గర, ప్రతి రోజు ఏదో ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఆవులు, కుక్కలు రోడ్లపై నిలబడటం వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం కలిగిస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి - సంతనూతలపాడు



శ్రీవారి దర్శనం చేసుకున్న మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో వేంచేసియున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున, వైసిపి నాయకులు స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో సంతనూతలపాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ, చెంచిరెడ్డి దంపతులు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు దంపతులు, స్థానిక సొసైటి చైర్‌పర్సన్ దుంపా యలమందారెడ్డి రాజేశ్వరి దంపతులు, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, యూన్నీ రాణి దంపతులు, చీమకుర్తి సొసైటీ చైర్ పర్సన్ జి ఓబుల్ రెడ్డి, ఇనమనమెళ్లూరు ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, మద్దిపాడు మండల వైసిపి అధ్యక్షులు మండవ అప్పారావు, నాయకులు కె శేఖర్‌రెడ్డి, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్)ఉన్నారు.



వాటర్ క్యాన్లు బహుకరించిన కొల్లా శ్రీనివాసరావు

వాటర్ క్యాన్లు అందజేత

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని నాగులపాలెం గంగకు 30కూలింగ్ వాటర్ క్యాన్లను కొల్లా రామయ్య జ్ఞాపకార్థం కుమారుడు బాపట్ల మాజీ రోటరీ అధ్యక్షులు కొల్లా శ్రీనివాసరావు రూ.18వేల విలువైన క్యాన్లను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కొల్లా శివరామ కృష్ణ ప్రసాద్, పాబోలు ఉదయ భాస్కర్, కొల్లా నరేంద్ర కుమార్, తెళ్ల రమేష్ చంద్ర, సపోర్ట్ అధ్యక్షులు పోలిశెట్టి చంద్రం, పాబోలు వెంకన్న, గిరిధరరెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొండయ్య

ఇంటింటికీ టిడిపి మేనిఫెస్టో

ప్రజాశక్తి - చీరాల

ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని టిడిపి ఇన్‌చార్జి మద్దులూరి మాల కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. పట్టణంలోని పట్టాభి స్వీట్స్ షాప్ దగ్గర ఆంజనేయ స్వామి ఆలయంలో పూజల అనంతరం సాల్వస్ సెంటర్ గంట మార్కెట్, రామకృష్ణ పురం పంచాయతీ వరకు ప్రచారం చేశారు. టిడిపి పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, కౌతరపు జనార్దన్, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, డేటా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ఇటుక బట్టీ బాలయ్యకు నివాళి

ప్రజాశక్తి - పొదిలి

అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని నందిపాలెం గ్రామానికి చెందిన గ్రామ సీనియర్ నాయకులు పోతురాజు బాలయ్య (60)కు పలువురు నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మార్కాపురం మాజీ శాసన సభ్యులు, టిడిపి ఇన్‌ఛార్జీ కందుల నారాయణరెడ్డి గ్రామంలోని బాలయ్య స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆవులూరి యలమంద, టిడిపి మండల అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమాంసాహెబ్ పాల్గొన్నారు.

వైసిపి నేతల నివాళి

మండలంలోని నందిపాలెం గ్రామంలో సీనియర్ వైసిపి నాయకులు పోతురాజు బాలయ్య ఇటుకబట్టి బాలయ్య(60) అకాల మరణం సందర్భంగా పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. బాలయ్య మృత దేహానికి నివాళు లర్పించిన వారిలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాదాల వారిపాలెం మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్, పొదిలి మండల ఇన్చార్జి ఎం తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, నగర పంచాయతీ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు, కంభాలపాడు మాజీ సర్పంచ్ పులగొర్ల శ్రీనివాసులు, మండల నాయకులు దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మాదాలవారిపాలెం సొసైటి ప్రెసిడెంట్ ఆనికాల ఈశ్వర్‌రెడ్డి, వైసిపి మాదాలవారిపాలెం సచివాలయం కన్వీనర్ గుంటూరు నాగిరెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, యూత్ నాయకులు గుంటూరు పిచ్చిరెడ్డి, బోనం బ్రహ్మరెడ్డి, కామునూరు వెంకట్రావు, ఆనికాళ్ళ రాజా, వైసిపి కార్యకర్తలు నివాళులు అర్పించారు.

టిడిపి గెలుపు అత్యవసరం

- 17వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు అత్యవసరమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. జనం కోసం జనార్దన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం ఒంగోలు నగరం 17వ డివిజన్ లోని పెళ్లూరులో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఆయన మళ్లీ సిఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, రాచగర్ల వెంకట్రావు, 17వ డివిజన్ అధ్యక్షులు సున్నిబోయిన జాలయ్య, గట్టుబోయిన కృష్ణ, అంచాల చంద్రశేఖర్, చిరుమామిళ్ల శ్రీను, మద్దూలూరి శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు పార్లమెంట్ సీటు ఇవ్వాలి

చంద్రబాబు నాయుడుకి ఏలూరి వినతి అందజేత


చంద్రబాబుతో ఏలూరి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ సీటు తనకు ఇవ్వాలని మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని టిడిపి నేత ఏలూరి కోటేశ్వర రావు కోరారు. ఈ విషయమై గుంటూరు జిల్లా దాచేపల్లిలో చంద్రబాబు నాయుడుని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి గా , విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వివిధ హోదాలలో గత 23 ఏళ్ళుగా పార్టీలో పనిచేశానన్నారు. ఈ నేపథ్యంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని చంద్రబాబు నాయుడుని ఏలూరి కోటేశ్వరరావు కోరారు.

నేడు ఐదు డివిజన్లలో ఇళ్ల పట్టాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో సోమవారం ఐదు డివిజన్‌లలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30గంటలకు తొమ్మిదో డివిజన్‌లో లబ్ధిదారులకు పులివెంటకరెడ్డి కాలనీ ఒకటో లైన్‌లో, ఉదయం 10.30గంటలకు మూడో డివిజన్ లబ్ధిదారులకు బలరాం కాలనీ సచివాలయం వద్ద, ఉదయం 11.30 గంటలకు ఐదో డివిజన్ లబ్ధిదారులకు తిరుపతమ్మ గుడి వద్ద, మధ్యాహ్నం 12.30 గంటలకు 11 ,13 వడివిజన్ లబ్ధిదారులకు శారదాబాలకుటీర్ స్కూల్‌లోని సచివాలయం వద్ద అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

6న సర్పంచుల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పంచాయతీలను నిర్వీర్యం చేస్తూ, ఆర్థిక సంఘం నిధులను నిలువుదోపిడీ చేస్తున్న ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఈ నెల 6న నిరసన కార్యక్రమం జరుగుతుందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి తెలిపారు. ఆదివారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా సమస్యలపై కనీసం స్పందించని ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం క్షమించరానిదన్నారు. వేలాది కోట్ల ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించడమే కాక, సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో పంచాయతీలకు సమాంతర వ్యవస్థలు ఏర్పాటు చేసి వాటిని నిర్జీవం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఈ నిరసనకు జిల్లాలోని సర్పంచ్‌లందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఉపాధ్యక్షులు రావిల్ల సుధాకర్ పాల్గొన్నారు.


దర్శి రైడర్స్‌కు కప్పు అందజేస్తున్న నిర్వాహకులు

టి10 క్రికెట్ విజేత 'దర్శి రైడర్స్'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం క్రికెట్‌లీగ్ టి-10 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా దర్శి రైడర్స్ టీమ్ విజయం సాధించింది. రన్నరప్‌గా రాయవరం లెవన్(మార్కాపురం) జట్టు నిలిచింది. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పిసిఎల్ (ప్రకాశం క్రికెట్ లీగ్ బై మాగుంట) మెగా ఫైనల్స్ గత నెల 29 నుంచి ఆదివారం వరకు ఒంగోలు పివిఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో టి-10 క్రికెట్ టోర్నీ నిర్వహించారు. మెగా ఫైనల్స్‌లో దర్శి రైడర్స్ టీమ్, రాయవరం లెవన్(మార్కాపురం)పై విజయం సాధించింది. బహుమతి ప్రధానోత్సవ సభలో వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్, లాయర్లు యత్తపు కొండారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, గొర్రెపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాచూరి రామిరెడ్డి మెడికల్ క్యాంపులో

1590 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత ఎనిమిది సంవత్సరాల నుంచి ప్రతి రెండు నెలలకోసారి దాచూరి రామిరెడ్డి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం స్థానిక డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో 1590 మంది రోగులు పాల్గొని వైద్యసేవలు పొందారు. మెడికల్ క్యాంపులో డాక్టర్ గోపాలం శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ రవితేజ, డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ ఎస్.ధీరజ్‌బాబు పాల్గొని వైద్య సేవలందించారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ షుగర్ ఉన్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎముకల


న్యామతుల్లా బాషాకు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు


శిబిరంలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్

పటుత్వం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా క్యాంపుల నిర్వహణకు ల్యాప్‌టాప్‌లు అందజేసి.. క్యాంపు అభివృద్ధికి తోడ్పడుతున్న బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత న్యామతుల్లా బాషాకు క్యాంపు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహణకు చీమకుర్తి నుంచి డాక్టర్ జవహర్ రూ.10 వేలు, డాకా సుబ్బారెడ్డి రూ.20 వేలు సాయం అందజేశారు. వారికి క్యాంపు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపులో వైద్య సేవలందించిన డాక్టర్లకి, జయప్రదం చేసిన వాలంటీర్లకు క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక ఎస్ఎస్ ప్లాజాలో ఆదివారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకు ఎలా అయితే మద్దతు తెలిపి, అండగా వున్నారో అలాగే తనకు కూడా మద్దతుగా నిలవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు మాట్లాడుతూ నాగార్జునరెడ్డిని ఆదరించి అభిమానించి వచ్చే ఎన్నికలలో అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో శివపురం సురేంద్ర, నరసింహులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


అన్నా, కుందురును సత్కరిస్తున్న నాయకులు


టిడిపిలో చేరిన వారితో విజయ్‌కుమార్

టిడిపి, జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ సమక్షంలో పలువురు టిడిపి, జనసేన పార్టీల్లో చేరారు. ఆదివారం స్థానిక ముస్లిం షాదీఖానా ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యాలయం ఆవరణలో పలువురికి కండువాలు కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సూర్యానగర్,తోపుబజారులలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో విజయకుమార్ పాల్గొని.. మాట్లాడారు. కార్యక్రమాలలో జనసేన జిల్లా నాయకులు రాయపాటి అరుణ, కందుకూరి బాబు, టిడిపి రాష్ట్ర నాయకులు అడకా స్వాములు, జిల్లా నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, ఉన్నం సుబ్బారావు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలు నగరంలోని పలు డివిజన్లకు చెందిన వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఒంగోలు నగరం 47వ డివిజన్ చెందిన వైసిపి నాయకులు వేమూరి కొండలరావు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 56వ డివిజన్ గోపాల్ నగర్ ప్రాంతానికి చెందిన వైసిపి నాయకులు ఎండేటి వెంకట సుబ్బారావు టిడిపిలో చేరారు. 2వ డివిజన్ కేశరాజుగుంట ప్రాంతానికి చెందిన వైసిపి నాయకులు సైకం మార్క్, పాదర్తి వాసు టిడిపిలో చేరారు.

నేడు ఓటర్ల చైతన్య కళాయాత్ర

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగున ఉదయం 10:30 గంటలకు ఒంగోలులోని సంతపేటలో గల ఎన్జీరంగా భవన్‌లో 'ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' అనే అంశంపై కళా యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ కన్వీనర్ కొల్లా మధు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డితో పాటు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సుంకర సాయిబాబు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ మాగులూరు నాగేశ్వరరావు సూపరిపాలన పాలన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆళ్ళ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

సరుకులు ఇవ్వకుంటే ఫోన్ చేయండి

- టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫిర్యాదు చేయొచ్చు..
- రేషన్ సరుకులను అమ్మితే కార్డు రద్దు చేస్తాం..
- జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఉదయభాస్కర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో ప్రతినెలా రేషన్ సరఫరా సక్రమంగా లబ్ధిదారులకు చేరవేసేలా జిల్లా పౌర సరఫరాల శాఖ పని చేస్తోందని, రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు సకాలంలో సరఫరా చేస్తూ వారి హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. వినియోగదారులు రేషన్ సరుకులను వినియోగించుకోకుండా అమ్ముతున్నట్లు తెలిస్తే వారికి రేషన్ సరుకులు అవసరం లేదని భావించి రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. రేషన్ సరుకులను ఎండియు వాహనదారులు సరిగ్గా ఇవ్వకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫిర్యాదు చేయవచ్చంటున్న ఆయనతో 'ప్రజాశక్తి' ముఖాముఖి..

ఇంటింటికీ రేషన్ సక్రమంగా అందడం లేదనే విమర్శలు వస్తున్నా అందులో వాస్తవం లేదు. ఇలాంటి విమర్శలకు సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డిస్ట్రిబ్యూషన్ లొకేషన్స్ స్టేటస్ యాప్‌ను రూపొందించింది. వాలంటీర్లు కొత్త యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నారు. దీని ద్వారా వారి పరిధిలోని లబ్ధిదారుల ఇంటికి ఎమ్‌డియు వాహనం ఏ సమయానికి వస్తుందో కూడా పూర్తిగా సమాచారం అందజేస్తారు.



ఈ నెలలో 9579.513 మెట్రిక్ టన్నెల బియ్యం, 306.020 మెట్రిక్ టన్నుల పంచదార, 665.611 మెట్రిక్ టన్నుల గోధుమపిండి అలాట్‌మెంట్ ఇచ్చాం. ఇందులో ఇప్పటికి లబ్ధిదారులకు 35 శాతం రేషన్ సరుకులు సరఫరా చేశాం. గతంలో కందిపప్పు కొరత కారణంగా ఇవ్వలేకపోయాం. కందిపప్పు కొరతను అధిగమించేందుకు జిల్లాలో ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నాం. ఈ పాటికే పొదిలి మండలంలో ఎనిమిది, పుల్లలచెరువులో ఒకటి చొప్పున కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసిన కందులను నేరుగా జిల్లాలోనే మర పట్టి కార్డుదారులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే నెల నుంచి జిల్లాలో కందిపప్పు కొరత లేకుండా కార్డుదారులకు కొరత లేకుండా కృషి చేస్తున్నాం.

సరుకులు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే..

లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వాలని ఆదేశిస్తున్నా కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులే స్వయంగా డబ్బులు అడుగుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ఎండియు వాహనదారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొంతమంది ఎండియు వాహన దారులపై చర్యలు తీసుకున్నాం. రేషన్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులున్నా, ఎండియు వాహనదారుల ఏమైనా ఇబ్బందులు పెట్టినా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారానికి కషి చేస్తాం.

అక్రమ రవాణాపై కేసులు..

రేషన్ అక్రమ నిల్వలకు, రవాణాకు సంబంధించి గత ఏడాది 120 (6ఏ) కేసులు నమోదు చేశాం. అలాగే ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 20 (6ఏ) కేసులు నమోదు చేశాం. అంతేకాకుండా ఏడు రైస్ మిల్లులపై కేసులు నమోదు చేశాం. అందులో ఉన్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేశాం.

సరుకుల పట్ల అపోహలొద్దు..

రేషన్ సరుకుల్లో పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యం, గోధుమ పిండి సరఫరా చేస్తున్నాం. నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు తప్పకుండా పరిశీలిస్తున్నాం. బియ్యం నాణ్యత కనుగొనే అధునాతన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. లబ్ధిదారులు భద్రపరచుకునే విధానంలో లోపం ఉంటే సరుకుల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉండొచ్చు. అయినా నాణ్యత విషయంలో ఏమైనా తేడాలు ఉంటే పైన తెలిపిన టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయొచ్చు. ఫోర్టిఫైడ్ బియ్యం, గోధుమ పిండిలో దాగి ఉన్న పోషక విలువలు గురించి అంగన్‌వాడీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రేషన్ సరుకుల పట్ల ప్రజలలో ఉన్న అపోహలు వీడాల్సిన అవసరం ఉంది.